క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని దేవన్నపేట, అలియా తండా, మధు తండా, సుబ్బయ్యపల్లి ప్రాంతాల్లో గురువారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏడీ అశోక్ తెలిపారు. 11కేవీ లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఆయన పేర్కొన్నారు.

'లార్డ్'కు రాష్ట్రస్థాయి ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డు



హసన్‌పర్తి: భీమారంలోని లార్డ్ స్వచ్ఛంద సంస్థకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో లార్డ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు డాక్టర్ నారగోని నరేష్‌కు అవార్డును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అందజేశారు.

బాక్సర్ అఖిల్ గౌడ్‌కు సన్మానం



హన్మకొండ: బాక్సింగ్ జాతీయస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన బాక్సర్ అఖిల్ గౌడ్‌ను మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, తదితరులు సన్మానించారు. హనుమకొండ వడ్డెపల్లిలోని తన స్వగృహంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో అఖిల్ గౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, అరవింద్ ఆర్య, పేరిణి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేడీసీలో స్వచ్ఛత హీ సేవ



విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎన్‌సీసీ కేడెట్లు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సురభివినోద్‌రావు, డాక్టర్ చిన్నా పాల్గొన్నారు.

రంగసముద్రంలో గుర్రపుడెక్క తొలగింపు



ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు కరీమాబాద్‌లోని రంగసముద్రం చెరువులో బల్దియా కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి పర్యవేక్షణలో గుర్రపు డెక్క తొలగింపు పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. చెత్తాచెదారం, గుర్రపు డెక్క తొలగింపును త్వరలో పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

కాజీపేట రూరల్: తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతోందని, ఈక్రమంలో వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని కాజీపేట దర్గాకు చెందిన భారత జాగృతి హనుమకొండ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు పబ్బోజు శ్రీకాంత్‌చారి ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని తెలిపారు. గురుకులాలు, పాఠశాలల్లో మౌలిక వసతులకు నిధులు విడుదల చేయాలని, యూనివర్సిటీల్లో వీసీలను నియమించాలని, టీచింగ్ నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు.

జగన్మోహన్ రావుకు అభినందన



హన్మకొండ అర్బన్: రాష్ట్ర కోఆపరేటివ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికైన ఎన్నమనేని జగన్మోహన్ రావును టీఎన్జీవోస్ నాయకులు హనుమకొండలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, శ్యాంసుందర్, లక్ష్మీప్రసాద్, రాజేష్‌ఖన్నా, రామాంజనేయులు, రాజేందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలు



హనుమకొండ గోపాలపూర్‌లో బతుకమ్మలతో మహిళలు, యువతులు, చిన్నారులు





హసన్‌పర్తి: ఎస్‌వీఎస్ విద్యాసంస్థలో బతుకమ్మలతో అధ్యాపకులు

ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను నగరంలో తొలిరోజు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు పెద్దసంఖ్యలో ఆలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఒకచోట పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ సందడి చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటం ఆడుతూ ఆటపాటలు ఆడిపాడారు. - సాక్షి నెట్‌వర్క్



బాలసముద్రంలో..



మడికొండలో..



హనుమకొండ ఎలైట్ స్కూల్‌లో..



న్యూశాయంపేట ప్రకాశ్‌రెడ్డి పేటలో..



తిలక్‌రోడ్డులో బతుకమ్మలతో శ్రీజగన్మాత మహిళా సహకార సంఘం మహిళలు



గోకుల్‌నగర్‌లో..





కాజీపేట ప్రశాంత్‌నగర్ ఫేజ్ -3లో..



కాజీపేట రైల్వే దేవాలయంలో..







హనుమకొండ అశోక కాలనీలో..



కాశిబుగ్గ ఓసిటీ క్లబ్ ఎదుట..



వివేకానంద కాలనీలో..



వరంగల్: సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు

చదరంగంతో మేధో సంపత్తి పెంపు



విజేతలతో కేయూ ప్రొఫెసర్ పద్మజ

వరంగల్ స్పోర్ట్స్: నిత్యం చదరంగంలో సాధన చేసే మేధో సంపత్తి పెంపొందుతుందని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ పద్మజ అన్నారు. తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో హనుమకొండలోని తుషారా హైస్కూల్ ఆవరణలో అండర్ -15 బాలబాలికల చదరంగ పోటీలను బుధవారం నిర్వహించారు. సాయంత్రం జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ పద్మజ హాజరై విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటమిని సైతం సవాలుగా తీసుకుని రాబోయే రోజుల్లో విజయం సాధించాలని సూచించారు. నిర్వహణ కార్యదర్శి పి.కన్నా మాట్లాడుతూ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 100మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. పోటీల్లో బాలుర విభాగంలో శ్రీసాయి వేదాన్స్, లక్ష్మీసార్వాని, అల్లాడి శ్రీవాటస్స్, బాలికల విభాగంలో బండి అక్షయ, హరిప్రియ, శాన్విక విజేతలుగా నిలిచినట్లు కన్నా వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్, వైశాలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లియాఫీ ఆవిర్భావ దినోత్సవం



పండ్లు పంపిణీ చేస్తున్న లియాఫీ సభ్యులు

కాశిబుగ్గ: లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ -2 టీం ఆధ్వర్యంలో కాశిబుగ్గ మదర్‌థెరిస్సా హోంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథల మధ్య కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏజెంట్లు మాట్లాడుతూ అందరికీ జీవిత బీమా అందించాలనే ఉద్దేశంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కష్టకాలంలో ఎల్ఐసీ బీమా ఆదుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో లియాఫీ సభ్యులు (ఏజెంట్లు) రఘునారెడ్డి, రాజిరెడ్డి, కుమారస్వామి, తిరుపతిరెడ్డి, వీరస్వామి, శ్రీను, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



బాధితుడికి ఫోన్ అందజేస్తున్న ఆటోడ్రైవర్

వరంగల్ చౌరస్తా: వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సీకేఎం ఆస్పత్రి రోడ్డులోని పూల దుకాణంలో బుధవారం పూలు కొనుగోలు చేస్తున్న క్రమంలో ఎలుగు శ్రీనివాస్ తన ఫోన్ పోగొట్టుకున్నాడు. కొంతసేపటి తర్వాత మొబైల్ కనిపించక పోయేసరికి ఏఎస్సై తంగెళ్ల యాదగిరికి బాధితుడు సమాచారం అందించాడు. ఆ నంబర్‌కు కాల్ చేయగా, తిమ్మాపురానికి చెందిన ఆటో డ్రైవర్ ఫోన్ ఎత్తి ఈ ఫోన్ పూల దుకాణం వద్ద దొరికిందని చెప్పాడు. అనంతరం ఏఎస్సై సమక్షంలో బాధితుడు శ్రీనివాస్‌కు ఆటో డ్రైవర్ ఆ ఫోన్‌ను అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు. డ్రైవర్‌ను పలువురు అభినందించారు.

'ఆచారి' సేవలు చిరస్మరణీయం



ఆచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అతిథులు

మామునూరు: తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొలుగొడ్డు ఆచారి సేవలు ఆదర్శనీయమని కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, గుండు చందన, బీజేపీ ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్ కొనియాడారు. ఆచారి జయంతి సందర్భంగా వరంగల్ 37వ డివిజన్ రాంగోపాలపురం ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమంలో ఆచారి వారసులు బొలుగొడ్డు ప్రభాకర్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. తొలుత ఆచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోగి సురేష్, గుండు పూర్ణచందర్, రామ్మూర్తి, కందిమల్ల మహేష్, అల్లం కేశవ్‌రాజు, సంగరబోయిన చందర్, చింతం రమేష్, బిల్లా కిశోర్, పెసరు కుమారస్వామి, కటకం సాంబయ్య, ఎలగందుల లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

అడవుల పునరుద్ధరణకు విత్తన బంతులు



విత్తన బంతులు వేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

ఖిలా వరంగల్: అంతరించిపోతున్న అడవులను పునరుద్ధరించేందుకు విత్తన బంతులు దోహదపడుతాయని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తోట వైద్యనాథ్ సూచించారు. ఖిలా వరంగల్ మండల పరిధిలోని నక్కలపల్లితోపాటు పలు గ్రామాల్లో వాసవి క్లబ్ స్మార్ట్ సిటీ, ఇంటర్నేషనల్ వరంగల్ అధ్యక్షుడు ఎలగందుల రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మట్టి, పేడతో తయారు చేసిన విత్తన బంతులను బుధవారం వేశారు. ఈ సందర్భంగా వైద్యనాథ్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ద్వారా సుమారు రూ.2లక్షల విత్తన బంతులను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వేయనున్నామని వివరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు పుల్లూరి శ్రీధర్, గునిశెట్టి రాజేశ్వర్‌రావు, సంతోష్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా దసరా ఉత్సవాలు



మాట్లాడుతున్న దూపం సంపత్

కాశిబుగ్గ: ఎప్పటిలాగే ఈసారి కూడా కాశిబుగ్గలో దసరా ఉత్సవాలను రాజకీయాలకు అతీతంగా ఘనంగా నిర్వహించన్నట్లు కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ఈసారి కూడా కాశిబుగ్గ చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు తీర్మానించినట్లు వెల్లడించారు. సమావేశంలో కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి సభ్యులు భయ్యా స్వామి, సముద్రాల పరమేశ్వర్, ఓని భాస్కర్, గుల్లపల్లి రాజకుమార్, చిలవేరు శ్రీనివాస్, గోరంటల మనోహర్, రాజు, ఓంప్రకాష్ కోలారియా, వెల్దండి లక్ష్మణ్, వేముల నాగరాజు, మార్త ఆంజనేయులు, సిద్దోజు శ్రీనివాస్, రామా యాదగిరి, క్యాతం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్

మడికొండ: మాదిగలపై ఎమ్మెల్యే నాగరాజు అనుచిత వ్యాఖ్యలు సరికాదని, వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్ డిమాండ్ చేశారు. మడికొండలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడుతూ ఈ విషయాన్ని స్పీకర్ సుమోటోగా స్వీకరించి ఎమ్మెల్యే నాగరాజును భర్తరఫ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హనుమకొండ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారు సురేందర్, ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బరిగల ఫినోకర్‌బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట్ల ఉమామహేష్, దార ధనుంజయ్, వస్కుల భాస్కర్, మౌళి, ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి తిప్పారపు మల్లేష్, కిరణ్, సారంగపాణి, రాకేష్, గడ్డం కిరణ్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ నిర్మాణ పనులు ప్రారంభం

హసన్‌పర్తి: కేయూ - కాజీపేట మార్గమధ్యలోని వివేకానగర్ కాలనీలో బస్‌షెల్టర్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో ఆర్టీసీ ముందంజలో ఉందని కొనియాడారు. ఆర్టీసీని లాభాల బాటలో నడిపించానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోందని వివరించారు. ప్రజాతంత్ర ఆలోచన వేదిక అధ్యక్షుడు దశరథం, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు శేషగిరి, ప్రధాన కార్యదర్శి విజయ్‌పాల్, ఆలయ ప్రధాన అర్చకుడు మధుశర్మ, అమరావతి కాలనీ అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సారంగపాణి పాల్గొన్నారు.

గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళి

స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నగరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. - సాక్షి నెట్‌వర్క్



హనుమకొండ కలెక్టరేట్‌లో..



వరంగల్ కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్ సత్యశారద, అధికారులు



పబ్లిక్ గార్డెన్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు రావు పద్మ, మార్తినేని ధర్మారావు, తదితరులు



హనుమకొండలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు



కాజీపేట రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్ కాలనీలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలో రైల్వే నాయకులు



కేయూ క్యాంపస్‌లో నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, అధ్యాపకులు



బెటాలియన్‌లో కమాండెంట్ రాంప్రకాశ్




నిట్‌లో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు



ములుగు రోడ్డులోని ఎల్బీ కళాశాలలో..

ఇంటి వద్దే ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం



ఐనవోలు: మండలంలోని కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన కాటబోయిన రాజు తన భార్య భార్గవి పురిటి నొప్పులతో బాధపడుతోందని ఉదయం సుమారు 5.30 గంటలకు 108కు కాల్ చేశాడు. కాగా హనుమకొండలోని ఐఆర్‌సీఎస్ వద్ద ఉన్న 108 అంబులెన్స్ వాహనంలో ఈఎంటీ చైతన్య, పైలెట్ వెంకటేశ్ గ్రామానికి చేరుకున్నారు. పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో వారు హోం డెలివరీ చేశారు. కాగా.. భార్గవి మగ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం వారిని 108 అంబులెన్స్ వాహనంలో వరంగల్‌లోని సీకేఎం ఆస్పత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేశారు. రాజు కుటుంబ సభ్యులు చైతన్య, వెంకటేశ్‌ల సమయస్ఫూర్తిని అభినందించారు.

బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

ఖిలా వరంగల్: అక్రమంగా మద్యం నిల్వచేసి విక్రయిస్తున్న బెల్ట్‌షాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. సుమారు రూ.38,220ల విలువైన మద్యాన్ని సీజ్ చేసి, ఎనుగందుల లలిత, ఎండీ.సలీమ్‌పై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

గంజాయి తరలిస్తున్న యువకుడి అరెస్టు

వరంగల్ క్రైం: సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న యువకుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ప్రకాశ్‌రెడ్డి ప్రాంతంలో స్కూటీలో 230 గ్రాముల గంజాయిని తరలిస్తున్న హనుమకొండ స్నేహనగర్‌కు చెందిన రాపోల్ సాయికుమార్‌ను ఎస్సై రామారావు అరెస్టు చేసినట్లు సీఐ వివరించారు.